౪ - మోహనరాగము - చాపుతాళము.

పల్లవి- ఇసబోనమ్మినయీ దెంబదెల్లా చ్చే-టిష్టిగ్నమోయీస్పృడో
బొమ్మాలేక-యిగనేసుడోసిముడొ॥

అనుపల్లవి.

నోసలిబూడిగోట్టి-నోష్టంగందమెత్తి
కుసునీకుండాడోడు-గుండాలెముంగాల॥ ఇస

౧ ఏకులబుట్టేబుండేటిదో రాగిదిచిరచూ-తాకించ కేతక్కెతాంబూలా లియ
ల్నంట ఇస॥(మూ
పోకారపద్దంతపదలచ్చేతుండువా-డాకుసుంతుంటియ్యావదెం చేకంబాణా

౨ గోమగులంటశింపీగిపు గేల్పే యుండాయి-అడుగునపబనోరళ్లెల్ల బెట్టింది
తడిగేలేవగటుండిఅదిగేపే రెటమను- పడుసూపిన్నోళ్లేందో పక్కలాయి
సరగా॥ ఇస

3 బోగమాలాళ్లేనాయీగామం టేల్లాదె-సూగాచిప్రట్టుకసూచ్చమెంతే
. నాగేడేపుండావొనక్కిరసపోదులే-బేగిరాసూతాడిబేమ్మానిదిడిసాచ్చె॥ ఇ

౪ తాలాలువాసగమేలాలాగుతుండాగ-సీలేడికలుసూడశిత్రాలాడా

పూలంట శెమగొలుపుట్టుగి ప్చాల్సోనో- తా తేనగారిందాం యిశలపుంట్లే
కంచోలె॥ ఇస

౫ చీటి వెలుగుతుండా వోరణాలకిందూరి-యీటీలెగబట్టుం డే ద్దెమంట్కా
యేటికేలఅయ్యేర కే దాలు పాటకిం. కోటిసూస్త్రయేనుగో పాలు సెలుండాది॥ ఇ

౫ - మోహనరాగము - ఆదితాళము.

పల్లవి. మాసలకేకిదికెరంగాబదలక-మంచిగామం పలవీరంటోయి

అనుపల్లవి.

యేసనదెల్లోయి రేతిరిదొరద్ద-యీ నెగొక్కై యూలనిలబడడిగి త్తే। మాస

౧ నెగిరోల్లో సకక్రంగబట్టాల్ని నే-నడిమద్దెపునాకొం డెలకిరితికెం
బగుమాణము సేసిదండపమదు రె-బయిటికెల్ని చాములోరియిద్దేకు॥ మాస

౨ అప్పయమల్లలయారికిచన్నదు-ఆ రేండ్లా యమడకకట్టి శెల్లో
యిచ్చి లెమ్మపి రెమగతా రెణ్ణర-యింగనున్ని పింగళింపుఅణుభోగం॥ మా

౩ వారకసారకమంటని.గంజబు-యీరి కెతెసిసూపిరింతపొడగన
పేరుగనమెపొయిలోపిల్లె లే- పెందలంట శెప్ప లేమియెంట్లోషు మాస

౪ పొత్తలకా లెగవూరికిదీనికి- మెత్తొచ్చి రెమడవకాశచాంగితె
కొత్తకాపుల్నిడంటనిమురి-కినాకొం డెలువునకల్లుపడనెయెగదల॥ మా

౫ వేణుగోపాళచామిమిన్నే-యేకయింతంగల్నే అరుచోద్యం
చాణలెక్క పబళముయీచద్దులు- చెంజికాడయింట్లో యిదబ్బెరకడ॥ మా

౬ - పంతువరాళి రాగము - చాపుతాళము,

పల్లవి నగరానతెప్పతిర్నాల్ల యేడికెసూన్ను నాగునివు రాలేదంటే-అపిడె

అనుపల్లవి.

అగుమూడిమొర్లచ్చి-తొంగటాయాటమబళివి
చిగమెత్తినట్టైక్రి-వాగిరితో సెప్పక నెరెయ్యి॥ నగ

౧ పదమచరచుకాడ-పందిలేబగినోదం
సమరేశిందేచోదెం - చామిదేయింతా
యెదురుమలుగకూ-డాం డేశిరింబెలుపున
అదెశెయిసూపియ్యోశి-రాన్నే మాశికింతింత్తై॥ నగ

౨ సో కూదిగులయ్యో-క్లెమా యేటలసంపి
వోమామగ్గిలో యే సే-రొనముకాడా
యేమా బేమనమూక-యెక్కడి యిషమరాఘుం
రామానుజపజలో-రాల్నం బెయిశికేస్తై॥ నగ

3 అంగల్లనారుతుకూల-అయ్యోతోడేమేశగాల
బంగారుగరుకుమాంల-బారుమేలారా
చంగినీగుట్టాలల-చ్చాయిపల్లకేనుగల
జంగమాల్లాబేడె-మంగలోల్లువాశేడే॥ నగ
4 తెప్పజలణముసేసి-లేంగాజెపబులకెట్టి
తప్పకకుసునికుంట్రి-తమబలగంతో
అప్పడేబోగమా-లాడ్రేయిగ్గినాలొద్ద
గుప్పెంచట్టాచ్చి-రెప్పడోగిరకుర్రాన॥
5 ఇష్టేకంబానాల-కేషగ్గిబెట్టిరో
సష్టేసుకొనెగబ్బు-సుంచేవులో
అష్టేణుగోపాలు-కాణ్ణేచెయిమొక్కేసి
శెటుసాంట్లుంటిగ-జేంద్రమోచ్చమెతెల్లె॥ నగ

౭ - పంతువరాళిరాగము - ఆదితాళము.

పల్లవి. సంగనాకమనుబీమేడుండాయి-బింగరమోయిబాపనోల్లకు

అనుపల్లవి.

అంగల్లోఅచింట్లోగింజలె-చంగిటికిశిరినపిండెసమైతె॥ సంగ
1 మొండిపిన్నెలేణ్ణుండిశడొచ్చిరో-మోగరించుకొనిలెమ్మంటెలెర్ర్యారు
శండితనమిడుశత్రెపీడుంటె-వుండొద్దనుయింగుంటెవ్వారోల్లె॥ సంగ
2 వేదాల్లోపరిచిచెంతుంటెయేయిటకీణ్ణెగోరస్తపడుండలె
గోదారైతెగుడ్డెల్లిందేమీడగొండపొమ్మనుపిండొల్పుంటెనాలెంజ॥ సంగ
3 వోడయ్యెంపిల్లుసూపించెనాయాలు-యీడనేపడిసాయెల్పుంటిపిసాసులు
బూడెదీశడ్డైమొగానచోంపింగ-మేడదెత్తుయంగాలపూరోల్లె॥ సం
4 సెప్పచ్చినగుంజిగానిసారశేం-శాత్రికమాపీగూడెల్లగుడుక్కుదు
సోపణానాసూల్లెదంటమొరిగితె-శూశెరంటయానొళ్లొసేట్టొటాకసి॥ సం
5 యేనుగోపాలునికెరికెమాకాపిరె-మేలుకాన్పిశీకురాయేతొంతెల
యీనెలెల్లగనికోరకొగ్గింజలె-యిగతావృగతంతెలకుంటెనాలెంజ॥ సం

౮ - పంతువరాళిరాగము - ఆదితాళము.

పల్లవి. బాపడామల్లోశెనావుదబ్బెలి.పండువమ్మనాడవిప్పిస్తినే-మా

అనుపల్లవి.

మేపిబెమ్మరాచ్చిశకలబడెరా-యిసనకాయలుమొదటికిశప్పద్దనేవ్ర॥ బాప
1 ఆశిరోదంపింగళిస్త్రీవసలైలె-అచింతలుకోల్లెరకతిన్నె

కాశికిపోయ్యొస్తేంబొల్లవో-కరవాడైమేటికొండేవుఆసోత్రి బాప
౨ కుంజమైపురిదాడెలెజంజం-బూతమాపీదిమొగాన
శెంజిదురగమైతెమేలుబెట్టుకొ-శెపితెయింటెమాసలకొడుకనొచ్చు॥ బా
౩ చంచైచప్పొంటకమూచిలలో-సాకలెంగఆంటూ-గుంజీత్రైం
పంచాంగంయిపొద్దశిసిత్తం-పంగబగలమేస్త్రైకసిప్పడాలె॥
౪ పిన్నపెద్దవంటమొరిగినకుక్కను-తిన్నకీర్చకరాసవరదుశేతాంయి
కన్నలెంజకొడుకలకుపరేశం-కానిముస్తికొక్కరిసుక్కంటసనేస్త్రి॥ బా
౫ ఏనుగోపాలబామితిరునా-ళ్లల్లుకూడుబెడుమరాడమస్తుగ
వాలెగేశగింజలీనెకిరమాయె-దానదరమంతూపెన్నైపైశెయ్యొచ్చు॥ బాప

౯- నాధనామక్రియరాగము-చాపుతాళము.

పల్లవి. మనుపాణమ్మబాకే-యీద్రేగాముకళేభారం-మనుపా నమ్మబాకే

అనుపల్లవి.

మనుపాయీద్రేగాము-మట్టిసట్టెంటిది
పనిశేటిలోనుండే-పరమాతుక్కడెల్నంటె॥ మను
౧ త్రొమ్మిదిసారంపూళ-తోళేనరమాళగ
బెమ్మగాయించిది-బెష్టకారికట్టె॥ మను
౨ ఎన్నెంటావెంకేలు-వెంకముంగలెంటికేలు
కన్నయామలబుట్టి-గడకుంబెగబ్బి॥ మను
౩ పయిమెన్నెలమగున-పరమశాంథలము
మయిదుయీస్నృదుశేశి-మచ్చిగప్పిండాడు॥ మను
౪ తనవోపాణశెత్తి-ఖరమధాణంశెశి
యినవలెరామేంఢెం-కనమోచ్ఛము॥ మను
౫ ఎంటవగీటిరావు యేనుగోపాలుని
బంపైపాదకవళం బట్టాలేఘట్టిగ॥ మను

౧౦ - మోహనరాగము - చాపుతాళము.

పల్లవి. ఇచ్చేవాయీదికిలే-శొచ్చేవా

అనుపల్లవి.

రచ్చశాయకంట-రాశలేమోయీడ
ఇచ్చలేవరూక-యేనుగోపాల॥ ఇచ్చేవా
౧ సంతకాడయీతపాపలగ్గవంట సనోరమునేడు
యెంతపొద్దెక్కె-నేమేమాలకాడొస్తి-యేమమ్మయీగోడు

శింతోనముద్దమాశిన్నోడడిగతలిక - శిపొమ్మంటివినాడు
యంతశెప్పినయినవుఝగనేమాశినిగాను-సుంతకలసూడు-మంచోడు॥ ఇ
౨. బగుమాణనిప్పించెబగిశేనాయీమూతి- పాతశేరుందెంటివి
నగరదచ్చసశిన్నాగిశేతులోబోశి - ననుసూశిదాగుంటివి
అగసాలచ్చివంతో అస్నేలమంటేన- న్నాడీపోసకొంటివి
యిగతామాకిరితప్పినమేశన-శేసా-మ్మిగమేతామంటుంటివి-మస్తింటివి॥ఇ
౩ దోశాలముందఅనాశారినగదో-దాశికిరమ్మంటివి-
పాశమువరికూమపాణకమింతెచ్చి-పాతికెలెక్కంటివి-
వాశోసమీననిన్నాగముస్పాతికెశెప్ప-వాద్దియవ్వాద్దంటివి-
గాశిబెట్టినాతోకలతుంటిచీచీమే-బ్రాశిపోపోమ్మంటివి॥ లెమ్మంటివి

౧౧ - మోహనరాగము - ఆదితాళము.

పల్లవి. బాపనోంముశెప్పెదింటుంటె-పయికమేడదంకాడు-

అనుపల్లవి.

దీపాక్ రెయినాపక్క-లెమునుకొని-కాపెంగిటిదేయిరిట్లోసాస్తిన॥ బాప
౧ శిరతనినచ్చత్రంబాద్యేనంటి-శిన్నోన్నెనుకొని
పరిసంబడికైపోద్దెన్నెల్లో-పచ్చిబీమేపిసుక-ని-
బారుగులుగారుకుంటానేమలోనమ్మిన-బాయ్యానిసూనుకొని-
పరిగచ్చేనంటెదుగ్గాల్లెతల-శరయిమపిసుమంటశైసాపడిగితే॥ బాప
౨ ఆగిత్తైనునేదిసొంటిదేమో-అయ్యోరంటీడు-
మేగిలేస్తేమేదాలేసదతా-డెగేశనంటాడు-
యీగరిస్తునాశేతులోశెయ్యే-శిప్పడిగిలిస్నాడు-
రాగడేశినీయిసోసమగ్గిబడ-రాగిరూకదాపెట్టింగోతెక॥ బాప
౩ కానాలగాడతంత్రిగాడీ-గాజులుమేపించ-
తానేరాకల్లాలకుదీసపోయి-తైదలువాడ్డించ
గానానికిమంగలెంగునెట్నించి-గామానిడిపించ-
కానియేనుగోపాలుడిశారిశెం-తానేయీశిన్నోన్నిడిపించి॥ బాప

౧౨ - ఆరభిరాగము - చాపుతాళము-

పల్లవి- అగ్గితెరుణాలంటఅజ్జుసికతలంట-అపురామెంతరుసాద్దమే-
బారతకత-ఓ రామెన్నెన్నింతలే॥

అనుపల్లవి.

నగ్గిజయమ్ముదీని సుట్టుబలామదు-అగ్గుకోరపుఅయ్యార్నడిగేసిసాచ్చిన॥ అగ్గి

౧ యిగనేనుపయినెక్కి-యీబిసనూడాశ్చి-
బగుపేగ్గలెన్నెన్నో-బలికిదుశ్శాసూని-
మొగముచూడగానె-మొర్చనాయాలక్షి-
గుగురుమిగురనకుండ-గుడ్డెల్లగుక్కెనె॥ అగ్గి

౨ అనుమంతెనకటోడు-అబిమన్నుడంటనె-
సనియునోలెబట్టి-సాముశెయుచుఅక్షై-
యినమెయీరబద్రు-నిసనకాయలుడొక్కి-
కనురెప్పెశేతల్కి-కర్ణునిశించనె॥ అగ్గి

౩ యిరన్నెచ్చుచద్దకు-ఇంద్రజిత్తొకరెయ్యి-
దురివోదనునిశెయిలో-దూరిముకుక్కనన్నెల్లి-
అరశిపిసాశోలె-అశ్వద్దామనుమింగి-
సురివోదమాయనే-సూడయేడిగున్నె॥ అగ్గి

౪ జేరిబూరుగలింట-గారదేవలమెద్ద-
యీరపతిమెకుమొక్కి-యిటుతలత్తెతల్కి-
మారుబాసోమెకడు-మొలతిత్తొవిలించుకొని-
శారెడ్డెపీశెడిదో-జనులకిచ్చెనేసివు॥ జగ్గి

౫ తేసీగగుములోతే-తెండెతెండెగపంజ-
కోనచముద్రంగుంట-కొనసునల్పడిసూడె-
నానాదించింగల్లె-నానారంచంతోలె-
మేనుగోపాలుడు-మెటులగాయించెనె॥ అగ్గి

౧౩ - పంతువరాళిరాగము. చాపుతాళము.

పల్లవి.

నాన్నారముచల్లో నానాదింమందెంట-నయముగిచ్చేరంటనె-సూడే-

అనుపల్లవి.

ఈసన్నెపొట్టకెక్కె నే-యీదేవుండాదెంటె-
కోట్నిగొండపోతె-కొందురేవాగుర్రైన॥ నన్నా

౧ ఇలనేడసూల్లైదెయీసుల్లైమగ్గ వె-మలుగుశాపలాడమ స్రంటనె-
తలమెంటికెతాళ్లనిలుపుపొడుగ్గైయ్యానె- అలసొచ్చేతల్కి-డ అంబలోం
డుండెరే॥ నన్నా

౨ అమ్మారంటిత్తలికొమ్మలుంగరాలు-దెమ్మాని స్త్రీల్లుతిమ్మురాత్తా-

కుమ్మరకుక్కదోట గురువ్రలగుమూడెల్లి బొంచొమ్ముగసూడాలే చోద్దెం గుండాలె॥ నన్నా

3 మోడోల్లశీన్నెంగుమెచ్చైలకంటూచ్చి - ఏడిదోచలు తెన్నోకెండుకోని - ఆడసిల్లుదాగిఅగ్గలేసురుకెత్తె- సూడలేదెవుల్లిసూడమేడగున్నె॥ నా ॥

౪ అవిడిప్పటికీయలెంతచింగారమే - నబురుకొక్కమోలునాన్నెముగా-

పెబువేగాయించెనూబెమ్మనిమించెనో- నుబిలమైయుంచుయీసూనిదీయనిశాత

౫ కాశిపోడుగెతి కినకలదాయిగోపిరం- మొశశీలుగల్లోమెగిరేరేమె- వాశమ్యోర్లుగుముశైవావొయిరేచిలమెద్ద - పాశవురూడేగోపాల్లని దయశాత॥ నా నా

౧౪ - పున్నాగవరాళిరాగము- చాపుతాళము.

పల్లవి. నచ్చుత్రంబొయ్యెత్తామె-చంద్రూమాశి-నచ్చుత్రంసూశొత్తమె.

అనుపల్లవి.

లచ్చుముశన్నారుద్ర-రవుసేమాగోల్లెంగు-

పచ్చిపేమిశిరిపుడే-పయిణామంటుండారు॥ నచ్చు

౧ బోగనూల్లాడేరంటె-శిరతసగొల్లో-వాగనాలేడికంటె- (దంట॥న॥

నూగింజైవ్యోడముండనూకటమిపరితం - తాగనీలుంచెంటదన లొట్టలే

౨ గురుగులగవంటనె-శిన్నెంత్రాకుక్క-స్తానుగుపండేశంటనే

యెరమొకొక్కస్తానట్టమ్మెప్పిలెజైస్తాన్న-అర్చిచంద్రదకతగట్టిఆడేరంచేశ్శాలు॥ న

3 తొగురుశీల్లురుంటనె- కాశిశిరేస్తె-తగరవుంగరమోటెంక్టె

ఇగనేనుమండపమెనకలింటోరుండాంయి-నెరోరొచ్చెరంటబగుయె

౪ కొత్తచింబాళంటనే-శెపించింది-శిత్తూరికాడంటనే (దిగ్గుణ్ణంట॥న॥

మెత్తుపరతమామసూరలం టుండావా - నెత్తిపాగిడుతలెత్తి శానె

౫ నందనలుంచెటనే- దుగ్గానికి-శందిరిమి. శంటనె- (తల్పి॥నా॥

వుంచెంటీతజెల్లమేశినని ప్పట్లు-కొందారామేయెను గోపాలుడుండావు॥న

నాధనామక్రియరాగము - ఆదితాళము.

పల్లవి. కిన్నవాస్తానిలబమురుంటె-గింజలేడధైతం-యాండ

అనుపల్లవి.

అస్సిలేవెమెండొల్లాడబెట్టిన-ఆగిత్తెమలెల్లారకతలై॥ కిన్న

౧ వరచాలేమంటవిమొగబెత్తైనో-దరయిూసికె-రంశెశిశిసెరకలు-

శరవల్లోశాపలుసారేశెరి-శాలల్లోకత్రబయిటికెల్లలే॥ కిన్న

౨ కొలువులంటసూస్తెఅబమునుబముల-కొంపలిడశిమెలలేకుండడమే.

చలిగివాగిరికైనంత పాతలె-సారశము తెనిగ్గు పాట్లు జెప్పితె॥ కిన్న
౩ ఉప్పుగద్దెము త్తికేభ లుపిరం-వృపాశము న్నాయేమంటడగరు-
యిప్పుడేవంతలో యెగబగ త్రైతె యాకాపి రెషెట్లా యెల్ దోయను॥ కి
౪ మూ వాలాయశంగిదేశి యేపికి ముశిల్ దిత్రై లేసంటద్దిగలే-
పావం లేగోడ్లసూన్న శింగెం-పండెన్నో గూటిగూటి బాబ్బాభో॥ కిన్న
౫ ఈశ మెల్లుకుంటే గాదరమం-యిన్నాల్ల లెపోసపో తెకులుకుదు-
నాడి స్త్రినెసగ బెట్టిన త్రైవలు-నాశారతో షికీసోస మేడడి॥ కిన్న
౬ వోరా యిద్దరచందాగింవను-నారాయసికీయాల కెంటికై-
కూరాకం టె నెసదలయ్యోరికి-బారబోసుకొనె శెలికె శికర్రలె॥ కిన్న
౭ ఏగిలేనై బుట్టి సంగ నేసక-యిట్లా వృదకాడి స్త్రైమానల-
బోగమిదికొల్ల బోత్ర మేలుని-రాగమేన గోపాలు డెయనాలె॥ కిన్న

౧౬ - ముఖారి రాగము త్రిపుట తాళము.

పల్లవి.

తేమశే శెవంట తెచ్చిన పైరమి - తెనుపు శెశగధవే-యిట్లా

అనుపల్లవి.

వోమగంటికి పోగా-పోగమూశబరువుగ-
బైరోలచ్చి రేకరింబేటియీనుమునికి గా॥ తేమ

౧ పసళ్ళునిగ్గు గాబూశి బైరలంట శెత్ర నేశి-అసలుకాటుక రాశి అట్టేసోగలు దీశి-
కసమబుద్దు హురోశి గౌరిపూజలు సేసి -- వసుధలోనిటు చూశివడు గు పెండ్లి
జేసి॥ తేరు
౨ సురుగీవృనితో సమముస్తూ సెనంటిదీజగము- తిరిగి తెచ్చినదనము దిగమింగే
శవిం దినము
శరపరములింుతము శేశం తెల్పునరతము- అరయనీ సాహాసము అంటె బ
ల్ రోసము॥ తేరు శే శె
౩ సీనోసు జెంటోమ శెప్పిందింతో కనాము-యీనెల్ కొడ్డికి పైడుమే
శనంటసితోడు-
కానిమ స్త్రిసూడు గసముగీపలమివృడు - యేనుగోపాలుడు వోరిచ్చునో
యింవృడు॥ తేమ శే శెనంట

సారంగపాణి పదములు - తృతీయభాగము.

శ్రీరస్తు.

సారంగపాణి-కీర్తనలు.

చతుర్థభాగము.

---

౧ శంకరాభరణరాగము-చాపుతాళము.

పల్లవి- వేణుగోపాలునివినుతవము-మరి-వేరేవక్క-రి పేరునుతవము

అనుపల్లవి.

వీణగకాశికినడుపము-ఖలుల-చిత్తముకొంగునగట్టముమా॥ (వేణు)

౧, పాపకర్మలకడపమెట్టము-పతిత-పావనుడేమాకుచుట్టము
గోపబాలునిభజనేదిట్టము-యముని-గొడవెందుకిది వేరేఘట్టముమా॥ వే॥

౨. పరమభక్తులదండవిడము-నర-పతులమేమికకొనియాడము
హరిసివినావేరేపాడము-దుర-హంకారులమోముబూడముమా॥ వేణు

౩. కర్మపాశములుసళ్ళింతుము-లోని-కలుషముకడిగిగాలింతుము
ధర్మమార్గమనుసరింతుము_పరం-ధాముని మదిలోబంధింతుముమా॥ వే

౪. నారాయణదివ్యనామము-యెన్నటికిమరువను నేనీమము
తారకమిదిమాకు క్షేమము-శ్రీధరునిసేవేపూర్ణకామము॥ వేణు

౫. రక్షించుమనిరవ్వసేతుము-యెదుట-రాకుంటెవకచెయ్యిచూతుము
పక్షివాహనయనికూతుము-మారు బలకకుంటెసిగ్గుదీతుమా॥ వేణు

౨-శంకరాభరణరాగము- చాపుతాళము.

పల్లవి.

మాటాడరావేణుగోపాలాయింత- మౌనమేమిర వేణుగోపాలాయిది

అనుపల్లవి.

ఏటిమర్మము వేణుగోపాల యికమా- కెవరుదిక్కు- వేణుగోపాలా॥మా॥

౧. మోముజూపర వేణుగోపాలా-నీసొ-మ్మేమిబోదుర వేణుగోపాలా
యేమిజెప్పవు వేణుగోపాలా-ముం-దేమిబుద్ధి వేణుగోపాలా-ఒక్క-॥మా

౨. రక్షించరా వేణుగోపాలా-నన్ను-పేక్ష సేయకు వేణుగోపాలా
కక్షిగట్టకు వేణుగోపాలా-సుంత-కరుణజూడర వేణుగోపాలా ఒక్క॥మా

౩. చేరదీయర వేణుగోపాలా-నన్ను-చెట్టబట్టర వేణుగోపాలా
వేరుసేయకు వేణుగోపాలా-కా, ర్పేటినగర వేణుగోపాలా ఒక్క-॥మా

యిల్లాలుసడ్డసేయక-యిల్లిల్లువిహరించసాగె॥ నీవారి
౨ అత్తగారునవరాథులకందరికీపొత్తులబాయ
ఉత్తముడౌమేనయన్నవాగే-లెత్తుకనితిరుగులాడె॥ నీవా
౩ కోడలందఱినోళ్లనిలచె-కొడుకుతలగొట్లమూరాయ
నాడేనిసోదరియొకస-న్యాసినంటుకొనిజరిగె॥ నీవారి
౪ కూతురుపారుబోతాయ-నీతిదప్పినడిచేనుమరిది
భూతేశుడైనమిబావ-చేతగాకబిచ్చమెత్తె॥ నీవారి
౫ హింసకువెరువనికాల-కంసుడుమేనమామనీ
సంసారమిటువంటిదయ్యె-స్వామివేణుగోపాల॥ నీవారి

౮ - గౌళిపంతువరాగము - చాపుతాళము.

పల్లవి. పట్టవలెనయ్యా-గట్టిగమనసు-పట్టవలెనయ్యా-

౧ పట్టవలెవేణుగోపాలుపదములు-కట్టవలెనువైకుంఠానికిమెట్లు
నెట్టవలెనుసద్వృత్తితోదినములు-మెట్టవలెపుణ్యభూములుభక్తితో॥ ప
౨ సేయవలెనుగంగాజలములోస్నానము-తోయవలెనుమదమోహమాత్సర్యము
వ్రాయవలెనుహరికథలుగంటమునబట్టి-కాయవలెనుభాగవతులసముఖము॥ పట్ట
౩ చూడవలెనుసద్గతిదొరికేమార్గము-పాడవనుశౌరినామసంకీర్తన
కూడవలెనుసాధుసజ్జనసంగతి-నాడవలెనుకృష్ణగోవిందయనుకంట॥ పట్ట
౪ చేరవలెనుపలుమారుముకుందుని-చేరవలెనుశ్రీపతినభయమిమ్మని
కోరవలెనుయేవేళమాధవుసేవ-నేరవలెనువాసుదేవునిమంత్రము॥ పట్ట

❀ ఈకీర్తనకుఅనుపల్లవిపాతమయ్యెనటితోచెడి.

౯ - భైరవిరాగము- ఆదితాళము.

పల్లవి. భక్తితోపిలచిపెట్టినయన్నము-పట్టెడైనచాలు-చేవులకు
అను పల్లవి.
రక్తిగాహితవైనపాటప-ల్లవివిన్నాచాలుకృష్ణా॥ భక్తి
౧ భావముదెలసిననాయకురాలితో-భాషించినచాలు-తెలసిన
కోవిదులకుకరుణనిచ్చుదానము-కొంచమయినచాలుకృష్ణా భక్తి

౨ కులమువెలయుసత్కీర్తి-వహించే-కొంపకొక్క-డేచాలు-ప్రజలను
అలమటబెట్టకఆర్జించినధన-మణుమాత్రమేచాలుకృష్ణా॥ భక్తి
౩ అప్పువనైతాతగట్టినజాగా-అడిగనైనచాలు-యిది
గచ్చుగాదుగాఢసుఖావాక్యములర-గడిసుపిన్నజాలుకృష్ణా॥ భక్తి
౪ వచ్చినవల్లదేయాచకస్వీకర్తృ-మెచ్చినంతేచాలు-సతులకు
హెచ్చువలదుభర్తదైవమని పూహించిరైనచాలుకృష్ణా॥ భక్తి
౫ దురితములణగేటందుకుదామోదరునిభజనచాలు-మీదట
పరతత్త్వముదెలుపుటకువేణుగో-పాలుడేచాలుకృష్ణా॥ భక్తి

౧౦ - గౌళిపంతువరాగము-ఆదితాళము.

పల్లవి. దాతనువాంఛలుజెరిపెదబ్బెలి-తలమీదనెసొడ్డు-చెయ్యి

అనుపల్లవి.

ధాతువదెలియనివైద్యముజేసే-ధగిడికొకసొడ్డు-గట్టిగ॥ దాతను
౧ పనిలేకనుపోరిగిండ్లకుతిరిగే-పణతికివకసొడ్డు-చెప్పిన
మనవులుభూపతికెరుగించనిదు ర్మంత్రికివకసొడ్డు-గట్టిగ॥ దాతను
౨ కలిగియుండేపొట్లకుదినజాలని-కఠినునికొకసొడ్డు-తన
వెలదినిపరపురుషులతార్చేమగ-వెధవకువకసొడ్డు-గట్టిగ॥ దాతను
౩ లంచముదినిపనులుచక్కసేయని-లండికివకసొడ్డు-మాట
మించనాడిచైవెలకలవేసే-వంచకునికిసొడ్డు-గట్టిగ॥ దాతను
౪ తనపద్యమువినిబహుమతిసేయని-మనుజునికొకసొడ్డు-పెద్దల
గనిదండముబెట్టకజుణిగేగణి-కాంగనకొకసొడ్డు-గట్టిగ॥ దాతను
౫ మాపురేపనుచునర్థులద్రిప్పే-మడియకువకసొడ్డు-వేణు
గోపాలుభక్తులదూషించే-కొంటెలకొకసొడ్డు-గట్టిగ॥ దాతను

౧౧ - పంతువరాళిరాగము-ఆదితాళము.

పల్లవి. హరినామస్మరణసేయకుంటే-అవతలగతియేమి-ఈ

అనుపల్లవి.

వెరపుదెలసినసత్సంగతివదలక-వేణుగోపాలుడైనశ్రీనర॥ హరి
౧ అన్నదమ్ములెడబాయకమునుపే-యాలునిష్ఠురోక్తులనకమునుపే
కన్నకొడుకుదండించకమునుపే-కాయమువ్యాధులచివుకకమునుపే॥ హరి
౨ వృద్ధాప్యముప్రాపించకమునుపే వుత్సాహముబలముడుగకమునుపే
నిర్ధనుడైవిగులుబడకమునుపే-నేత్రాలుపొరగప్పకమునుపే॥ హరి
౩ కట్టినూనుకొనిదిరుగకమునుపే-కంఠధ్వనితగ్గిపోకమునుపే

అజ్జాసుందరికీవంగక మునుపే-అంగములెలవణకు క్రొత్తక మునుపే॥ హరి
౪ దవడలులోనికిబోవక మునుపే-దంతపటుత్వముతప్పక మునుపే
చెవులకుమందముదట్టక మునుపే-చెల్లబోనడవ జేరక మునుపే॥ హరి
౫ అప్పుల కాపులుకదియక మునుపే-అన్న మొకరుదీసిపించక మునుపే
దొప్పలోనచైకడగక మునుపే-ధోవతెబరువైతోచక మునుపే॥ హరి

౧౨ - పంతువరాళిరాగము-చాపుతాళము.

పల్లవి.

ఇంతకంటెచోద్యమికవేరుయున్నదె-యెంతహాశ్చర్యమయ్యా-చూడ

అనుపల్లవి.

వింతలునీకథలువినవిన వేడుకలు-కంతునిగన్నచక్కని వేణుగోపాల॥ ఇంత

౧ భృగురాముడైయలజగతికశ్యపమునికి- తెగువనర్పించిన దేవుడవూ
మగటిమిచెడిబలిసిమధుర చాపణముల-వగలేకధరమూడడుగులు వేడినావంటె॥
౨ అక్షయవలువలుఅల్ల ద్రౌపతికిచ్చి రక్షించినట్టిశ్రీరమా నాథుడా
కక్షకట్టుకగోపకామినులమైలలు-నిక్షేపమ్ముగబట్టివృక్షమెక్కినావంటె॥ఇం
౩ శంకాటంకములేకజలరాశిబంధించి-లంకేశునణచినరణధీరుడా
కంకపత్రముదోడిగి కాలయవనుడుదరుమ- బింకెలబాయికొండ బిలము
జొచ్చినావంటె॥ఇంత॥

౧౩ - పంతువరాళిరాగము-త్రిపుటతాళము.

పల్లవి.కదలీవచ్చెనుజూడరే-వేణుగోపాలుడు-కనులపండుగగాను.

అనుపల్లవి.

పదిలుడైగరుడునిపైనెక్కి భక్తుల
ముదమందజేయుచు-యిదిగో రాజమార్గమున॥ కదలీ

౧ సురలునుతింపగను- వేదములవనీ-సురులుపఠింపగను
ధరణీశులతిభక్తి-తను సేవింపగాను
సరసీజాక్షులునాట్య-సరణినభినయింపగాను॥ కదలీ
౨ పగలువత్తులువెలుగగా-ఛత్రచామరములు-బాణవిద్యలుమెరయగా
మృగమదతిలకము- మోముకళలూరగ
వగగాకీర్తనభాగ-వతులుపాడుచురాగా॥ కదలీ
౩ భేరిదుందుభులుమ్రోయ-వందిమాగధులు-చేరిహెచ్చరికసేయా
వారణహాయములు-వరుసగుంపులైడాయ
మీరిసంతోసమున-మింటచందురుడుగాయ॥ కదలీ

౧౪ - పంతువరాళిరాగము-ఆదితాళము.

పల్లవి. మంచివాడనుచుకీర్తివహించే-మానవుడేఘనుడు-ప్ర

అనుపల్లవి.

పంచమంతకొనియాడగనీపద-భజనచే వేణుగోపాల మంచి

౧ తనకులాచారముబోవిడువక-తల్లిదండ్రిమాటనిగ్రహించక
మనసుతప్పుత్రోవలచూరసేయక-అనుదినంబుసత్సంగతివదలక॥ మంచి

౨ అప్పుతీసుకొనిసాక్ష్మగనాడక-ఆప్తజనులతోసన్నృతములాడక
తప్పుసాక్షిబలికియాఖ్యజెందక-ధర్మకార్యములువిఘ్నముసేయక॥

౩ ఆసజెప్పిచైవెలికిలవేయక-అన్యాయముచేసితగవుదీర్చక
భూసురోత్తములతోవాదించక-మోసగాండ్లగూడిచెలిమిసేయక॥

౪ అర్థులతోకటినోక్తులాడక-నాడబిడ్డలనుయుసురసిపించక
వ్యర్థముగాప్రొద్దుబుపోగొట్టక-వాలాయముసతినితప్పలెంచక॥ మంచి

౫ పరులమేలుజూచిలోనగుందక-బంధుకోటిమెచ్చనిపనిబూనక
ధరణీశ్వరుకరుణనమ్మిపొంగక-దాయాదులక్రూరదృష్టిజూడక॥ మంచి

౧౫- భైరవిరాగము-త్రిపుటతాళము.

పల్లవి. నీపాదపద్మములనిలిపేనంటేమనను-నిమిషమునిలువదయ్యా

అనుపల్లవి.

పాపకృత్యములకేపరుగిడుచున్నది-నాపాలిశ్రీవేణుగోపాలనిజముగ నీపా

నరహరినీనామస్మరణంటెకనరయ్యా-పరమభక్తులసెలిమిసరిపోదయ్యా
మురవైరినీమూర్తిదరిశింపనీదయ్యా-గరుడగమననన్నేగతికడతేర్చెవో॥ నీ

కామక్రోధములుగర్వముధనమాయె-తామసమింతైనతరగదాయె
పామరమిప్పటికిపట్టువీడదాయె-సామజవరదయేచందానబ్రోచేవో॥ నీ

వనజాక్షులమీదివాంఛవదలదాయె-తనువులస్థిరమనిదలచదాయె
జననమెత్తినమొదలుమనుజులసేవాయె-పనిబూనినన్నేపగిదిరక్షించేవో॥

౧౬ - గౌళిపంతువరాగము-త్రిపుటతాళము.

పల్లవి. ఎంతపేదవాడే-వేణుగోపాలు-డెంతపేదవాడే

అను పల్లవి.

అంతపేదగాకుంటె-అలనాడాకుచేలుని
అటుకులకుచేసాచునా-ఓచెలులార॥ ఎంత

పండమంచమెయుంటెభావజిజనకుడే-పాముపైనిద్రించునా
అండవేరేయుంటెఅచ్యుతుడాదనుజూని-అవనిదానమడుగునా

వుండనిక్షేత్రంబె ప్రొద్దుండరీకాక్షుడు-యధివాసము జేసునా-ఓచెలులార॥ ఎంత

౨ కట్టినవస్త్రమేయుంటె కంసవైరి గోపాంగనచీరలాగించునా

గొట్టుబడకయుంటె గోవిందుడేగతి-గోవులతా గాచునా

పొట్టనిండితె తైకొనిపోనుగొల్లలోరబడి పొంచి వెన్నముచ్చిలునా-ఓచెలులార॥ ఎం

౪ పతి పాటివాహనమే ప్రద్యుమ్నుని కేవ్వంబె-పక్షినెక్కి-తిరుగునా

దరివేరేపుంటె శ్రీధరుడనిశము నిజ-దాసులపంచ జేరునా

గురిత్రైరసాయకమేమరవైరికేయుంటె గరికెపోచబట్టునా-ఓచెలులారా॥ఎం

౧౭ - కాంభోజిరాగము - ఆదితాళము.

పల్లవి. పాపాత్మునిధనాధికారిగా-బంపేదొకరోత సతతము

అనుపల్లవి.

కోపము జేసేనరాధముకొలువు-గొలిచేదొకరోతా-ఛీఛీ॥ పా

౧ వలసినభాగ్యములుండి భుజించని-వానికలిమిరోత-యింట్లో

కులకాంతలు పుస్సురగన వేశ్యల-గూడెదొకరోతా-ఛీఛీ॥ పా

౨ జారస్త్రీగర్భంబున సుతుడై జనియించుటరోత, పరలో

వారకయాచకవృత్తినిదిరిగే-వానిబ్రతుకురోతా-ఛీఛీ॥ పా

౩ పుట్టినింటననవరతము భార్యను-బెట్టేదొకరోత-వగజేడి

పట్టెడుకూటికిచుట్టాకడప-మెట్టేదొకరోతా-ఛీఛీ॥ పా

౪ హీనుపంచమహాత్ములు గాచుట-యెంతతగనిరోత-తన

మానినివద్దికినన్యపురుషుల-పంపించుటరోతా-ఛీఛీ॥ పా

౫ తాపసినైయరిషడ్వర్గంబుల-తగిలేదొకరోతా-వేణు

గోపాలుపదములనమ్మియుం-గొలువకుటరోతా-ఛీఛీ॥ పా

౧౮ - సౌరాష్ట్రరాగము- ఆదితాళము.

పల్లవి. హరినారాయణగోవిందాయని-స్మరణసేయవేవోమనసా

అనుపల్లవి.

పురుషోత్తమదామోదర కేశవ-భోగిశయన వేణుగోపాల॥ హ

౧ ధర్మమందునిశ్చలమతినుంచి-దయాశాంతసత్యమునటించి

నిర్మలజ్ఞానమాక్రమించి-కర్మఫలము రామునకర్పించి॥ హరి

౨ పరమభాగవతుల సేవించి-భక్తిమార్గమున ప్రవర్తించి

అరిషడ్వర్గముల మొదలుద్రుంచి-అంతటను విష్ణువనితలంచి॥ హరి

౩ ఇతరచింతలన్నియు తొలగించి యిహసుఖంబు తుచ్ఛమనిత్యజించి

ధృతివీడక శౌరినిధ్యానించి-దుష్టజనులసంగతివదలించి॥ హరి

౧౯-ఆనందభైరవిరాగము - ఆదితాళము.

పల్లవి. ధర్మకార్యములకడ్డముబలికే - దబ్బలిదొకబ్రతుకా-శుద్ధ

అనుపల్లవి.

నిర్మలాత్మకులమదినొప్పించే-నీచులదొకబ్రతుకా-హరిహరి॥ ధర్మ॥

౧ మగనికివంచనజేసిభుజించేమానినిదొకబ్రతుకా-సభలో
తగవారినిలంచముగొనిమొరిగే-ధగిడీవొకబ్రతుకా-హరిహరి॥ ధర్మ

౨ తనసతిసంపాదనకాసించే-మనుజునిదొకబ్రతుకా-గురువుల
మనమునదలచుచుపూజింపనియు- న్మత్తునిదొకబ్రతుకా-హరిహరి॥ ధర్మ

౩ నాయరీతిగాధనమార్జింపని నరపతిదొక బ్రతుకా-కలిగీ
హాయిగతాడినిమొకరికిబెట్టని- యధముకదొకబ్రతుకా-హరిహరి॥ధర్మ

౪ తలిదండ్రులబుద్ధులవినవొల్లని- తనయునిదొకబ్రతుకా-ఒకరి
బలిమికలిమిజూడగనైచనిని - ర్భాగ్యునిదొకబ్రతుకా- హరిహరి॥ ధర్మ

౫ తాపత్రయములనంటించుకొనే-తపసిదియొకబ్రతుకా-వేణు
గోపాలునిభక్తులదూషించే- కొంటెలదొకబ్రతుకా - హరిహరి॥ ధర్మ

౨౦-కల్యాణిరాగము-ఆదితాళము.

పల్లవి. నిన్నుగొల్చియొరులవేడబోవుటే-నీకపకీర్తిగాదా

అనుపల్లవి.

పన్నగవైరివాహవేణుగో - పాలరాయయాపన్నసహాయ॥ నిన్ను

౧ ఎంచితీయిష్టదైవమనిభా-వించితిప్రణమిల్లిభక్తిగా
వించితిత్వన్నామమంత్రముజ-పించితీపూజించితి
పొంచితిప్రాపువారకుటకనుస-రించితిరక్షింతువనుచునా
సించితిదాసదాసులనువ-ర్తించితిమిగులసంతసించినీ॥ నిన్ను

౨ దేవరామునినులకీప్సితార్థము-లీవరాఅలద్రౌపతిమానము
గావరాగజరాజునుసత్కృప - బ్రోవరాలక్ష్మీవరా
సేవరాజిల సేయగానువర-మీవరాధీవరాయనుచుసం
జీవరాయనిబ్రహ్మగానుబహు-తీవరానదేవరాజవందిత॥ నిన్ను

౩ చేరితీశుభములిమ్మనుచుచల-పోరితిభూపతులబాగడిగో
జారితిఅజ్ఞానుడనైబహు-దూరితివేసారితీ
కోరితిహారికథవినులవిన-మీరితిదుష్టనరులసంగతి
దారితిమాయదెలియుటకమిము-జేరితేభారతీశనుతపద॥ నిన్ను

౨౧ - గౌళిపంతువరాగము - చాపుతాళము.

పల్లవి. నన్నుసేవికనేడఁబాయకా-నేర-నమ్మితిరాజగన్నాయకా

అనుపల్లవి.

కన్నతండ్రివేరుసేయకా-పాద-కంజములనుమరువనీయకా॥ నన్ను

౧. సకలసేవసేయలేనయ్యా-పద్మ-నాభదండాలుపెట్టేనయ్యా
కరుణయెంచుకచూడవేమయ్యా-యింత-కఠినచిత్తముకారాదయ్యా॥ న

౨ పాపాత్ముడనిమదినెంచకా-చే-పట్టవయ్యానిరసించకా
మాపురేపనిజరిపించకా-నీ-మాయవలలతగిలించకా॥ నన్ను

౩ వేణుగోపాలవిన్నావుగా-కా-ర్వేటినగరాననున్నావుగా॥
ప్రాణికోటికిదిక్కు-నీవెగా, పా-వనబిరుదందినావుగా॥ నన్ను

౨౨ - ధన్యాసిరాగము - చాపుతాళము.

పల్లవి. నిన్నునేవిడువాను-నీపేరుమరువను-నీబంటుబంటైనాను

అనుపల్లవి.

అన్నమెన్నటికిప్రసన్నుడవౌదువో-వెన్నముచ్చిలిదిన్నవేణుగోపాలా॥ నిన్ను

౧ నలుగురుబంధువులు-దలచకయున్నను-నరనాథుడలిగినాను
కులసతిమెందోడ్డు-కొనిపలుకకున్నను
చెలికాండ్లుబుద్ధులు-చెరుపవచ్చినాను॥ నిన్ను

౨ పాపాత్ముడనుచున్న-పారహితుడైనాను-భాషించకుండినను
కోపగించిలక్ష-కొదవలెంచినాను
మాపురేపనుచుమే-మరియూరకున్నాను॥ నిన్ను

౩ కామక్రోధాదులె-క్క-డవదలకున్నాను స్వాములుదూరినను
లేమివచ్చియొకరు-లెక్క-సేయకున్నాను
ప్రేమమరచిసుతులు-యేమరియున్నాను॥ నిన్ను

౨౩ - గౌళిపంతువరాగము- ఆదితాళము.

పల్లవి. భక్తిలేనిపూజలేమిటికి పత్రిదొరకగానే-భక్తిలేనిపూజలేమిటికి

అనుపల్లవి.

భక్తిలేనిపూజలేమిటికి-భాషించనిమగడుండేమిటికి
రక్తిగపాడనిపదమేమిటికిరహానివేణుగోపాలునిపాద॥ భక్తి

౧ జీతముముట్టనికొలువేమిటికి-చిలుకలేనిపంజరమేమిటికి
దాతలుదొరకనియూరేమిటికి-దైవముచేరనిగుడియేమిటికీ॥ భక్తి

౨ ఆకలిగానికూడేమిటికి-అక్షరముదెలియనిచదువేమిటికి

మూకలుగూర్చనిదారమేమిటికి-ముసలిలంజలకుసొగసేమిటికి॥ భక్తి

౩ మాటవిననితనయుండేమిటికి-మదిరానడువనిసతియేమిటికి
చోటుచాలనియిల్లేమిటికి-సొడ్డుబెట్టుచుట్టాలేమిటికి॥ భక్తి

౪ అక్కరకొదగనిసఖుడేమిటికి-ఆశలేనిపుట్టిల్లేమిటికి
సొక్కిసోలనివలపేమిటికి-సోమరిలంజలపొందేమిటికి॥ భక్తి

౫ మూశిచెవికిబావిలియేమిటికి-ముక్కిడితొత్తుకనత్తేమిటికి
పేలతలకుకురుచ్చేమిటికి-పిరికికిబంటుకాయుధమేమిటికి భక్తి

౨౪ - గౌళిపంతురాగము - ఆదితాళము.

పల్లవి.

పోరానితావులకుపోరాదు-బుద్ధిమంతుడైతే పోరానితావులకుపోరాదు

అనుపల్లవి.

పోరానితావులకుపోతె-సీరాపనిండెలువచ్చు
వేరేయవమానముపనిలేదు-వేణుగోపాలునిసాక్షిగ॥ పోరాని

౧ పగవానింటకుడువరాదు-బలవంతులకెడమియ్యగరాదు
మగువలయాలోచనవినరాదు-మానఘనులపోనాడగరాదు॥ పోరాని

౨ అప్పులుమెండుగసేయరాదు-ఆవలపంక్తిగిలించరాదు
మెప్పులువకరికిచోపరాదు-మెచ్చనినడతలునడవరాదు॥ పోరాని

౩ చేతగానిపనిపట్టరాదు-చేసినమేలుచెప్పరాదు
ఘాతకానికొడిగట్టరాదు-కాయముసతమనినమ్మరాదు॥ పోరాని

౪ కలిమిగలిగెననిత్రుళ్లరాదు - గాసివచ్చెననివగవరాదు-
వలవనివాదుకుబిలువరాదు-వంచనగావర్ధించరాదు॥ పోరాని

౫ పేదల కాసజెప్పరాదు - పెద్దలమదినొప్పించరాదు-
బీదలహాస్యముసలుపరాదు - బిచ్చానికిఅడ్డముపోరాదు॥ పోరాని

౨౫ - ధన్యాసిరాగము - చాపుతాళము.

పల్లవి. మనసాచపలముమానవాయీ-

అనుపల్లవి.

తనువునిత్యముగా-దనియెంతచెప్పిన॥ మనసా

౧ చయ్యనసుకృతము-సంగ్రహించలేక-
అయ్యయ్యోమితిదీరి- పొయ్యేవారినిజూచి॥ మనసా

౨ మూడుదినములు-ముచ్చటకైఅనృత-
మాడవలదనుచు-వేడుకొన్నగాని॥ మనసా

౩ పరకాంతలపొందునరకహేతువని-
పరిపరివిధముల - మొరలుబెట్టినగాని॥ మనసా
౪ ధర్మచింతవిడచి-దయదాక్షిణ్యములేక-
దుర్మార్గవృత్తిని-దుటుకొరగాదంటె॥ మనసా
౫ పనిబూని వేణుగో-పాలదేవునిపాద-
వనజములకునిన్ను-పైనవేయకగాని॥ మనసా

౨౭-గౌళిపంతురాగము-ఆదితాళము.

పల్లవి. అన్నిటికిదిసులభమార్గమనుమీ-హరినామస్మరణా-

అనుపల్లవి.

పన్నగశయనుడైనవేణుగో - పాలునిసన్నిధిజేరేటందుకు॥ అన్ని

౧ చన్నీళ్లలోమునుగుటకంటె - చలిలోజపముజేసుటకంటె-
మిన్నుజూచిధ్యానించుటకంటె - మిగులజన్మములుసలుపుటకంటె॥ అ॥
౨ వేదశాస్త్రములుచదువుటకంటె - అతివిముడైయాసనిద్రలేటకంటె-
జేవవాదములపోరలుటకంటె - పెంకువ్రతములనుకుడుటకంటె॥ అన్ని॥
౩ దివ్యదేశములదిరుగుటకంటె-తీర్థయాత్రలుపోవుటకంటె-
ద్రవ్యదానములిచ్చుటకంటె - తాపసిమైగుహలు జేరుటకంటె॥ అన్ని

౨౮-మధ్యమావతిరాగము-ఆదితాళము.

పల్లవి. భక్తిలేనివ్రతములెన్ని జేసిన-ఫలములేదుసఖ్మి-వి-

అనుపల్లవి.

రక్తులమనివేసాలుధరించుక - రహినివేణుగోపాలునిపాద॥ భక్తి

౧ జడలువెనకజీరాడిననేమి-జాహ్నవిలోపలమునిగిననేమి-
కడుపుగట్టివటిఋంచిననేమి-కాళ్లపాదుకలుమెట్టిననేమి॥ భక్తి
౨ కావివస్త్రములుగట్టిననేమి - కంఠములూసుకొనిగొణిగిననేమి-
లావుగతిరుమణిమెత్తిననేమి-లక్షతులసినర్చించిననేమి- భక్తి
౩ మేనినిండభస్మములదిననేమి-మెడలరుద్రాక్షలుపూగిననేమి-
నానాభూములుతిరిగిననేమి-నదులుసిద్ధుజగనుగొంటేనేమి॥ భక్తి

౨౯ - అసావేరి రాగము - త్రిపుటతాళము.

పల్లవి. నీదివ్యమంగళమూర్తి ధ్యానముభక్తి నిత్యముకృపసేయవే-

అనుపల్లవి.

వేదోద్ధారకుడైన-వేణుగోపాలనీ-
పాదద్వంద్వమునాహృ-త్పద్మమందునజేర్చి॥ నీదివ్య

౧ పుట్టిందిమొదలుగభూపాలకులగొలిచి-పట్టెడన్నానికైపరుగులెత్తి
పొట్టనించుకపతిలోపొంగుచుంటినిగాని-పట్టుగనొకనాడుప్రద్యుమ్న
యనన్నైతి॥ నీదివ్య
౨ నరకహేతువులైనదురితకృత్యములకు-మరగికండ్లకావరమున॥
పరకాంతలమోములరసిభ్రమసితిగాని-పురుషోత్తమనీపైబుద్ధినిలుపనైతి॥నీ
౩ పరమభాగవతులప్రల్లదములుబల్కి-గురువులనిందించికుటిలుడనై-
అరయకతలితండ్రులాజ్ఞమీరితిగాని-స్థిరచిత్తమునహరిని స్మరణ
సేయనైతి॥ నీదివ్యమంగళ॥
౪ అపకారములకునేనగ్రగణ్యుడనై-యుపకృతిమాటంటెనుగ్రుడగుచు-
అపకీర్తులకునేనర్హుడైతిగానీ-కపటవామననీదుకథచెవులవిననైతి॥ నీదివ్య
౫ యతులదూషణచేసియెదటిమేలోర్వక-కృతులుమానవులకర్పితముజేసి
గతవాసరములీగతిదాటించితిగానీ-పతితపావనసద్గతిజూపుమననైతి॥ నీది

౨౯-గౌళిపంతువరాళిరాగము-ఆదితాళము.

పల్లవి. ఇట్టిపనులుసేతురాయెట్టివారైన-యేమియెరుగ

అనుపల్లవి.

నట్టులున్నావుకార్వేటి-నగరవేణుగోపాల॥ ఇట్టి
౧ అచ్యుతుడనుచుచాలా-హాషించితిగానివెన్న-
ముచ్చిలించేదెరిగితేనేనీ-మోముజూతునా॥ ఇట్టి
౨ నారాయణుడనుచునిన్ను-సారెకువేడితిగాని-
చీరెలుదోచిందెరిగితే-చేరనిత్తునా॥ ఇట్టి
౩ భావజజనకుడనుచు-ప్రణమిల్లితిగానిపూరి
యావులమేపిందెరిగితే-సేవజేతునా॥ ఇట్టి
వారిజనాభుడనుచు-వరమిమ్మంటిగానినరుని-
సారధివైనదెరిగితే-సడ్డసేతునా॥ ఇట్టి
పీతాంబరధరుడనుచు-పిలచితిగానిపాండవ-
దూతనిదెలసితెయిల్లు-దూరనిత్తునా॥ ఇట్టి

౩౦ - గౌళిపంతురాగము- ఏకతాళము.

పల్లవి. హరిదాసులనుపాపా-లంటవుసుమీ-మదిలోనర-

అనుపల్లవి.

కొరలెందుకికవేణు-గోపాలుడైవనర॥ హరి
౧ ఏదోపొమ్మనినవ్వి-యొగతాళిజేసేది-

గామబూడిదెలోని-గచ్చకాయపగిది॥ హరి

౨ పరికించిచూడన-బ్బురమా బురదమట్టి-
దిరుగుచునుండుకు-మ్మరపురుగువందాన॥ హరి

౩ తజబిజిసేయక-దైవముసాక్షిగ
నిజముతామరపాకు-నీటనుంచిమొత్తినట్లు॥ హరి

౪ వింతగజూచేవు-యింతేదీకీలు-
చింతబుఱ్ఱలోపండు-చేరివాదిగినట్లు॥ హరి

౫ అంతరంగమునసీ-కనుమానమేలవ-
నాంతరమునునుండె-తంతుకీటముభంగి॥ హరి

౩౧ - యదుకులకాంభోజిరాగము- ఆదితాళము.

పల్లవి. జలజాక్షునిచింతించనిమానవ-జన్మవ్యర్థము-

అనుపల్లవి.

విలసిల్లు కార్వేటినగర-వేణుగోపాలకృష్ణాయని॥ జల

౧ ఉపకారముదలచనికరినాత్మము-వుండివ్యర్థము-మదిలో
చపలమువిడువకవ్రతములుతపములు-జేసుటవ్యర్థము-నిజముగ॥ జల

౨ తలితండ్రులపోషించనికొడుకులు-గలిగీవ్యర్థము-రిక్తుడు-
బలవంతులనెదిరించిప్రతిజ్ఞలు-బలుకుటవ్యర్థము-నిజముగ॥ జల

౩ సమరభూమినిచూరనిపిరికిబంటు-సాదనవ్యర్థము-దశవిధ-
గమకములతోవాయించనివీణా-గానమువ్యర్థము-నిజముగ॥ జల

౪ సరసులువినిశ[illegible]సనిమెచ్చని-చదువువ్యర్థము-షండుడు-
వరుడైరతిసుఖమెరుగనిసతియౌ-వనమువ్యర్థము-నిజముగ॥ జల

౫ దానధర్మముసేయకదాచే-ధనమువ్యర్థము-యేండ్లు-
శానాచెల్లినవృద్ధునకుపెండ్లి-జేసుటవ్యర్థము-నిజముగ॥ జల

౩౨ - ధన్యాసిరాగము- చాపుతాళము.

పల్లవి- హరితానేవున్నాడన్నిటికీ-యే-

అనుపల్లవి.

వెరవులేదికమాకు-వేణుగోపాలుడు॥ హరి

౧ వేమచుకుజనుల-వెంటదిరిగితేనేమి-
నామవ్రాసినవాడు-నేడువేగేవ్రాసునా॥

౨ పట్టేడన్నానికై-పరితాపమెందుకు
పుట్టించినవాడు-పూరిమేపునర॥ హరి
౩ అదయులోకకర్రిబ్రహ-ఆర్చేరతీర్చేర
మొదటబుట్టినచావ-తుదనెందుగల్గున॥ హరి
౪ ఒకరిగినంతేచాలు-నొకలక్షత్రుణ్ణమైన
పదిలముగధృవరాజ్య-పట్టమేలగవలెనా, హరి
౫ జంటచాయకప్రభువు-నంటితిరిగినరాదు
కొంటేరానిసొమ్ము కోసరితేవచ్చున॥ హరి

౩౩ - ధన్యాసిరాగము - ఆదితాళము.

పల్లవి. అద్దైకొంపవంటికియీ దేహ-మనిత్యమేమనసా

అనుపల్లవి.

మిద్దెమీదిపసుగులు రెణ్ణాళ్లును-మీ వేణుగోపాలుని సాక్షిగ॥ అద్దె
౧ బందెగొండ్లవంటిదిసంసారము-భ్రమయ కేమనసా
యెవరున్ననడమంత్ర మెజీవుని- కెవరు లేరుమన సాముమ్మాటికి॥ అద్దె
౨ పువ్వువంటిదియౌవనమనగా-పొంగ కేమనసా
నవ్వుగాదుసిరులు మెరువువంటిది-నమ్మ కేమన సా-ముమ్మాటికి॥ అద్దె
౩ పతితపావనునిపదపంకజములు-పట్ట వేమనసా
మదిని వేణుగోపాలునిమంత్రము-మరువ కేమనసా-ముమ్మాటికి॥ అద్దె

౩౪ - పంతువరాళిరాగము - ఆదితాళము.

పల్లవి. గుత్తలంజలనుమరిగినవారికి-దుత్తేకడపటను-వరాల

అనుపల్లవి.

తిత్తివృత్తదైనవెనకబోతే బెత్తమె వేణుగోపాల॥ గుత్తె
౧ కావలసినదిచ్చేదినములు-కాళ్లు రెండుకనులనొత్తుకొందురు
యీవులుడిగియిలుదూరితెగోరి-దేవిడాయనముదవుకొందురు॥ గుత్తె
౨ బేరసారములుడిగిబికారై-బిక్కి-కాయదిన్న కోతివలెబోయి
క్షారుచారుసేయవచ్చెనాశ్చం-గారకట్టదెమ్మనిదిగతేతురు॥ గుత్తె

౩ కడమబోయినమూడుదినముల్తైనా-యడముగాపవళించకగూడి
విడువలేకవాడిగిళ్లబారితే-మెడఅర్ధచంద్రునినియమింతురు॥ గస్తు

౩౫ - పంతువరాళిరాగము - చాపుతాళము.

పల్లవి.

కడుపాసీఎంత-ఘనమైతివా-యే

అనుపల్లవి.

కడగురుతులేదాయె-కలకాలమునందు॥ కడు

౧ పాతకాలుజేసేటిప్రజలబాధించేది-నీతిచేటకలిపేదినీష్టమానేది
జాతకాలుబ్రాసేదిజలధిలోమునిగేది-కోతినాడించేదనీకొరకేగదవే
౨ పేటలుగట్టేరిబేరములాడేదిమూటలుమోసేదిముచ్చిలించేది
పాటలుపాడేదిపయిరుపచ్చజేసేది-కోటివిద్యలునీకొరకేగదవే॥ కడు
౩ ఎలికబాకర్ల-బుద్రవ్వియెన్నవ్రేళ్లదీసేది-శిలలుభేదించేదిశివమాడేది
పులులబట్టుకొనిపురములుదిరిగేది-కొలువుగొలిచేదినీకొరకేగదవే॥ క
౪ యేవేళధనికులయిండ్లచుట్టుదిరిగేది-నావదాటించేదినవ్వించేది
తావువిడచిదేశాంతరమునసుండేది-గోవులరాచేదినీకొరకేగదవే॥ కడు
౫ ధారుణియేలేదిదండువాళ్లదిరిగేది-వారజాతులవిటులవలపించేది
భారకుడౌవేణుగోపాలునిమారేది-గోరుముట్టైత్తేదినీకొరకేగదవే॥ క

౩౬ - గౌళిపంతురాగము - ఆదితాళము.

పల్లవి.

పాపాత్ములకెక్కు-డిదీకాలము-పారమార్థికము-వేణు

అనుపల్లవి.

గోపాలాదోవగానివారింగలు-గొట్టరాసన్యాసులనైన॥ పా

౧ కులకాంతలవ్రతముభంగముజేతురు-బలిపీఠముగాట్టేమునిజేతురు
పిలువనంపినెత్తినపళివేతురు-పులిదాసళ్లకుబెట్టినకథగా॥ పా
౨ శంకించకపనులువరగదోతురు-శంబరమాయలుకల్పనజేతురు
జంకకలంచానికిచ్చైపాతురు-రంకుమగడుకడుపునొప్పిజూచున॥ పా
౩ పెద్దలసొమ్మపహరింపజూతురు-సద్దులేకనడిగితెతలయూతురు
రద్దిజేసిరచ్చలోకిదీతురు-యెద్దుపుండుకాకికిముద్దానా॥ పా
౪ తప్పులోనివండగదెమ్మందురు-తమప్రజ్ఞలుతామపొగడుకొందురు

అప్పటముగ సొంట్లు వెతకుచుందురు-కుప్పలు గాలిచి పేలాలు తినే॥ పా
౫ ఇరుగుపొరుగువారిని వేధింతురు-యెగరవేసి మాట్లాడి జయింతురు
వురగము వలెనే పగ సాధింతురు గురువుకు పంగనామము బెట్టే॥ పా
౬ పోటి జేసి యొకరికూడు దీతురు-పొంచులుండి విని జాబులు వ్రాతురు
పీటమీద పెండ్లి కొరగదోతురు-మోటు గాలి కెందైనా వెరచున॥ పా
౭ కన్నతల్లి యనుచు జేరవత్తురు-కల్ల పసిడి జూపి హాస మెత్తురు
చిన్నచిన్న పనులకు రాజొత్తురు-తన్నయింటికే రెండు దలంచె॥ పా
౮ మగనికి పెండ్లానికి పగ జేతురు-తగులుకొంటిరని కేకలు వేతురు
తగవుదీర్చు కొమ్మని వెలిదోతురు-యిగురు బొడిచి సత్తురు ద్రావేడి॥ పా
౯ వండి వండి తోడితేక బళింతురు-వచ్చి వచ్చి వాసాలే యెంతురు
వుండువలెనె ప్రజలను బాధింతురు-యెండిన నోటికి నీళ్ళు లేవనే॥ పా
౧౦ పిలువనివిందుకు బిరబిర లేతురు-బిచ్చగాండ్ల దరిమితలు వ్రమూతురు
చలువ పాగ జుట్టి చికిలి జేతురు-చలిపందిలి కుండబగలగొట్టే॥ పా
౧౧ కుటిలభావ మొకనాటికి మానరు-కుంభీపాకమున బడుట గానరు
యెటు జూచిన సత్క్రియలకు బూనరు-యిటు రమ్మంటే యిల్లు జేకొనే॥ పా
౧౨ వాసి దెలసి విహితము నడిపించరు-డాసి వేడుకొన్నా మన్నించరు
చేసిన మేలొక్కటి మది నెంచరు-కోసిన వేలికి సున్నము బెట్టని॥ పా
౧౩ ఒట్టు బెట్టుకొని మోసము జేతురు-వంచన చేకొంపము ంపజూతురు
జుట్టు చేత చిక్కెననుచు యేతురు-నట్టేటికి దీసి ఫట్టి ముంచె॥ పా
౧౪ చిట్టెలుగట్టుక యోచన సేతురు-పట్టిన పని సాధింపనె జూతురు
గుట్టు బైట వేసి సిగ్గు దీతురు-చెట్టు కెక్కమని సిచ్చనదీసే॥ పా
౧౫ సుడిగాటికి పన్ను దీసుకొందురు-గుడిమేర రాశి నిలుపమందురు
తడయక బ్రాహ్మణుల బోరుచుందురు-తడిబట్టలతో గొంతులు గోసే॥ పా
౧౬ రట్టు బడితిమనిమదిలో దట్టదు-రవలేశము దాక్షిణ్యము బట్టదు
చుట్టుపట్టు నొకరి మేలు గిట్టదు-పుట్టిన బుద్ధులు పుడకలతో సరి॥ పా

౩౭ - సౌరాష్ట్రరాగము- చాపుతాళము.

పల్లవి.

అక్షయపాత్రకు పోతేక దలనివాక-బిక్షము వేయరయ్యా-మూల

అనుపల్లవి.

క్షేపము త్రవ్వినె త్తిన బెట్టెరా-కుక్షింభరుల వేణుగోపాలనాస్వామి॥ అక్ష

౧ తెచ్చుకోవలెనని కొందరు-రాలే- లేయి బోనారంట కొందరు-బట్టి

గచ్చులకై నానుకడకుబోయి నననీ-ముచ్చవలె నెతలువ్రమూలకు
వాదిగేరు॥ అక్ష

౨ లేవపాలుమాలికొందరు-లోన-దేవరవుందనికొందరు- నడవ
దోవకడ్డమ్మై మెట్టిబోశిలిమునుముక-నీవాల్లోసిగింజలేవిసూపమనేరు॥ అక్ష

౩ తెల్లవారలేదంటకొందరు-యిదిమా-యిల్లుగాదనేవారుకొందరుఅయ్యా
మల్లిరమ్మనితడికెమరుగుకట్టుకొని-గిల్లివిదిలించరుగీపెట్టి గాని॥ అక్ష

౪ నింపుకొన్నదనికొందరు-అరువు-నీయచ్చితోడ కొందరు-త్రైంద
పిండిసరాలెశిత్తయుండలోనిలబడి-వుంటొద్దుమాయేపివుదురుమిడుకనేరు॥అక్ష

౫ వాపొద్దువద్దనికొందరు-నూతాం-తిసపొయ్యేదనికొందరు-యీ
దాసరోల్లవల్చితరమా కాపిరెం సేయు-యిసుల్లవుప్పైనోప్పియిర
బడిందనె రహహా॥ అక్ష

౬ చెయ్యితీరదనికొందరు-నేడు-వెయ్యానేరాదనికొందరు-బిగ్గ
కుయ్యావద్దునోరుముయ్యానుచురాయ-గయ్యాళిబైటకీగదిమిపొమ్మనెకృష్ణా॥అక్ష

౭ పెద్దలులేరనికొందరు-నేడు-శద్దిపమనేవారుకొందరు-నిలువు
టద్దములోకొప్పుదిద్దిచూడనెగాని-కద్దు లేదనరుయాకలికాలమహిమేమో॥అక్ష

౮ మించిందివేళనికొందరు-వద్దు-మీకు బెత్రాదనికొందరు-ఆబడె
సంచినిండవచ్చెసైరాసైయనిఅనుమా-నించి రేపురమ్మనేవింతయిదియేమొ॥ అ

౯ పూజవేళయనికొందరు-యేమి-పూచ్చిపెట్టావనికొందరు-సరినె
గాజడాళ్ళుబిచ్చగాల్లకీయితమాయ-గోజారకేశందికొంపొమ్మనేరకటా॥ అ

౧౦ ఈప్రొద్దుపొమ్మనికొందరు-కాని-యింగోనాడైనానికొందరు-యిట్టి
పాపాత్ములయముడుపట్టికట్టకమునుపే-కాపాడేదేలాగోపాల
నాస్వామి॥ అక్ష

౩౮ - శంకరాభరణరాగము- ఆదితాళము.

పల్లవి. ఉంఛవృత్తితోబ్రతికేవారికి-వుగ్రముకారాదు

అనుపల్లవి.

పంచసాయకునిగన్న వేణుగో-పాలదేవయేందునవగలేక॥ ఉంఛ

౧ అమ్మాఅకాట-అయ్యాయనవలె-పొమ్మం టెతలవంచుకపోవలె
రొమ్మనతంబురమీటుచుబాడుచు-రోసపడకయిల్లిల్లుదిరుగవలె॥ ఉంఛ

౨ ప్రొద్దెక్క-కమునుపేరారాదు-పొంచులువినిబైటచెప్పరాదు-
హద్దుమీరిలోనికిపోరాదు-అంగులజూచినవ్వరాదు॥ ఉంఛ

౩ వెంటనొకనిబిలుచుకరారాదు-వేడుకుంటెహాటము సేయరాదు-

కొంటెబిల్లతో వాదుకుపోరాదు-కోరసికోరి కెలుకోరరాదు॥ ఉంఛ

౪ కొంచమనుచుగోజాడగరాదు-కొట్లాడేచోటనిలువరాదు-
సంచిజూచుకొనీమొదబడరాదు-చాలదనుచుతిరుగరారాదు॥ ఉంఛ

౫ చెయ్యోదుడుకుసాహసముకారాదు-చేతతలుపుతట్టిపిలువరాదు-
బియ్యాపుమ్మేది తెలియరాదు-భీష్మకరించుకపోరాదు॥ ఉంఛ

౬ ఇచ్చిపెట్టినపదిదారికిందనవలే-యిప్పటికీదిపదిలతులనవలె-
తెచ్చినందులోముష్టివేయవలె-దేవుడేరక్షకుడనుకోవలె॥ ఉంఛ

౯౬ - భైరవిరాగము-ఝంపెతాళము.

౧ శ్రీరమారమణీమనోహర-చిరకృపాన్వయభాషణా.
నారదాదిమునీంద్రవందిత-నవ్యమణిగణభూషణా-
శారదాభ్రశరీరపావన-జనమదాంబుధిశోషణా-
భారతాన్వయపాలవేణుగో-పాలదీనజనావనా॥

౨ కాంతనిన్నెడబాసిదినమొక-కల్పముగభావించురా-
చింతచేపవళించురాచై-చెక్కిటనుగిలించురా-
కంతుబారిచెలించురానిను-కౌగిలించగనెంచురా-
పంతమేలరరారవేణుగో-పాలదీనజనావనా॥

౩ వెలదిగంధమువిరులటన్నను-వెగటుగాతిలకించురా-
కలికిచిలుకలపలుకులమది-చలకియులికిభ్రమించురా-
పలుకరించినచెలులతోప్రతి-భాషలుడిగితపించురా-
పలుకరాచలమేలవేణుగో-పాలదీనజనావనా॥

౪ చిన్నిప్రాయమునాడుచేసిన-చెలిమిదలచకయుందురా-
కన్నెబంపినపూలబంతులు-కానుకలువలదందురా-
విన్నపమువినవైతివికమా-వెలదితోనేమందురా-
పన్నగాధిపశయనవేణుగో-పాలదీనజనావనా॥

౫ పక్కజేర్చుకనాడుసంగిన-బాసలవియేమాయెరా-
పక్కముగపరికించిచూచిన-సీదిరావణమాయరా-
మొక్కవైనవిలాసవతిపై మేలయిటుకనరామెరా-
నిక్కజక్కనినెక్కవేణుగో పాలదీనజనావనా॥

౬ రాకయిటులపరాకుజేసిని-రాకరించుటనేయమా-
యీకరణిసధింపగాని-కేమయిననాదాయమా-
మాకలికిసిపొందుసేయక-మానియుండేపాయమా-

పాకశాసనవినుత వేణుగో-పాలదీనజనావనా॥

౭ నాటిబోటులలోనమాటికి-చొక జేసి తెదూరమా-
మాటిమాటికి మ్రొక్కి-వేడితె మరిమరీగంభీరమా-
ఆటపాటల మెటియగుమా-బోటియిలుబహుదూరమా-
పాటలాధరి నెనయవేణుగో-పాలదీనజనావనా॥

౮ ఎన్నడైననునీదుకూటమి-నెనయుటకుమైదాచెనా-
నిన్న మొన్నటిచెలులనేస్తము-నీకుహితమైతోచెనా-
అన్నిటను నెరజాణవనతగి-నందు కాయీయోచనా-
వన్నెమీరగ రార వేణుగో-పాలదీనజనావనా॥

౪౦ - కేదారగౌళరాగము-ఝంపెతాళము.

హెచ్చరికె.

పల్లవి.

హెచ్చరికెపరా- కిందిరా రమణా-

అనుపల్లవి.

హెచ్చరికెజతనంపు-హేమాబ్జచరణా-
పచ్చవిల్తునిగన్న-భవపాశహరణా॥ (హెచ్చరికె)

౧ పాలుపొందతిరువిసము-పొందుగభుజించి-
తిలకించిమణులవే-దికనువసియించి-
కలపంబుమైనిండ-కలయనలరించి-
విలసిల్లుకర్పూర-వీడెముగ్రహించి॥ (హెచ్చరికె)

౨ బంగారుచాయదు-ప్పటిచుంగుజీరా-
శృంగారమగుమోము-చెలువుకళలూరా-
రంగలదువిడిదికతి-రాజముమీరా-
పొంగుచునువచ్చెవు-భువనైకవీరా॥ (హెచ్చరికె)

౩ మగువలిరుగడలచామరలువేగనూ-
సొగసుగావేసొకతె-సురటీవేయగనూ-
గగనమునుండేసుర-గణముపొగడగనూ
వగలుగులుకుచును దే-వముని బాడగనూ॥ (హెచ్చరికె)

౪ పులకలేనగవువె-న్నెలలనిరసింపా
చెలరేగియప్సరలు-చేరినటియింపా
తులలేనివైభవముతో సందడింపా
వలవిత్రిదశులువిరుల-వానగురియింపా॥ (హెచ్చరికె)

౫ వాణీశుకరుణించి-వరమొసగినావు
ప్రాణికోటులనెల్ల-ప్రబలజేసేవు
నాణెమునకార్వేటినగరముననీవు
వేణుగోపాలుడై-వెలసియున్నావు॥ (హెచ్చరికె)

సావేరిరాగము-రూపకతాళము

హెచ్చరికె.

౧ శ్రీలలనామణిరమణా-శ్రితపోషణసుగుణా
శీలాఖిలమయవేణుగో-పాలహెచ్చరికె॥

౨ మురళీరవలోలాసుం-దరలలితకపోలా
పరమాత్మా శ్రీవేణుగో-పాలాహెచ్చరికె॥

౩ దివిజార్చితచరణాసమా-ధికదివ్యాభరణా
భవపాశహరణావేణుగో-పాలాహెచ్చరికె॥

౪ నవకాంచనచేలాదా-నవగర్వవిఫాలా
భవసన్నుతశ్రీవేణుగో-పాలాహెచ్చరికె॥

౫ కరుణారసభవనాముర-హరశూరత్రిభువనా
పరిపాలనశ్రీవేణుగో-పాలహెచ్చరికె

౬ వ్యాళాధిపశయనాస్ఫుటవారిజదళనయనా
బాలేందువదనావేణుగో-పాలాహెచ్చరికె॥

౭ దోషాభ్రసమీరాహిత-భాషాచలధీరా
భాషాధిపనుతవేణుగో-పాలాహెచ్చరికె॥

౮ హరినీలనిభాంగావిహంగరాజతురంగా
పదమోత్సవశ్రీవేణుగో-పాలాహెచ్చరికె॥

౯ సొగసౌశ్రీకార్వేటి-నగరమునవెలసిన
భగవంతుడవగువేణుగోపాలాహెచ్చరికె॥

౮౧ - నవరోజురాగము - దివ్యజాతిలఘువు.

౧ లాలెనుచుపూచేరు-లలనలింపునను
శ్రీలచెన్నలరును-ఉయ్యాలపాన్పునను
గోలరుక్మిణిదేవి-కోరిసొంపునను
బాళితోవచ్చెనీ-పైతలంపుననూ॥ లాలి

౨ జోలపాడెదమనుచు-జోడుగూడుకొని
బాలికలుతమలోన-పంతమాడుకొని
మేలిమిగనిన్నుయే-వేళపొగడుకొని
తాళిమితోవచ్చేరు-దయనువేడుకొనీ॥ లాలి

౩ కరమునసురత్నాల-కంకణముమ్రోవా
హరిణాక్షిమరువంపు-సురటిగొనివీవా
మరిప్రొద్దుబోయెనే-మ్మదనిదురబోవా
పరమపావనుడైన-పరవాసుదేవా॥ లాలి

౪ చిన్నిబాలులతోటి-చెలిమిసేయకురా
కన్నెకామినులదగ్గరికిబిలువకురా
మన్ననతోమీతల్లి-మాటమీరకురా
వెన్నయిచ్చేనునీ-వెంటదిరుగకురా॥ లాలి

౫ ధరలోనవసుదేవు-తనయుడైపుట్టి
శరణాగతత్రాణ-బిదురుచేబట్టి
వరుససద్భక్తులకు-సిరమొసగినట్టి
దొరవనుచుసుజనులెం-తురుగంటగట్టీ॥ లాలి

౬ జారచోరత్వముల-చతురుడైనావు
ధీరుడైయిల్లిల్లుదూరివచ్చేవు
వారుకోపించితే-వగలబోయ్యేవు
దూరగావలెననుచు-దుడుకుజేసేవు॥ లాలి

౭ అసురలనుశిక్షించి-అవనిరక్షించి
మసలకనుకౌరవుల-మదములణగించి
పొసగధర్మజుచేత-భూమియేలించి
రసికుడైచెలగితివి-రాజసమునించి॥ లాలి

౮ వాణీశరుద్రాది వందితుడవీవు
ప్రాణికోటులనెల్ల-ప్రబలజేసేవు

నాణెముగకార్వేటి-నగరముననీవు
వేణుగోపాలుడై-వెలసియున్నావు॥ లాలి

౮౨ - భైరవిరాగము - ఝంపెతాళము.

జయమంగళమునిత్య-శుభమంగళం.

౧ ఇందిరారమణునకు-నిభరాజవరదునకు
మందరోద్ధారునకు-మాధవునకూ
నందనందనుడైన-నవనీతచోరునకు
కందర్పశతకోటి-సుందరునకూ॥ జయ

౨ అసురసంహారునకు-నంభోజనాధునకు
అసహాయునకుచక్ర-హస్తునకునూ
వసుమతీకాంతునకు-వనజాదనేత్రునకు
కుసుమాస్త్రిదన్నయరు-కుంజరునకూ॥ జయ

౩ ఖగరాజగమనునకు-కనకమయచేలునకు
సుగుణాలవాలునకు-సుచరిత్రునకూ
అగణితవిలాసునకు-అఖిలదేవాత్మునకు
జగదేకవీరునకు-జయశాలికీ॥ జయ

౪ దీనమందారునకు-దివ్యమణిహారునకు
మానితాఖిలలోక-మాన్యునకునూ
గానలోలునకునా-గమనిగమవేద్యునకు
దానవారికితులసి-దామునకునూ॥ జయ

౫ దరహాసవదనునకు-దారిద్ర్యశమనునకు
పురుహూతవంద్యునకు-పూజితునకు
కరుణాసముద్రుడై-కార్వేటినగరమున
పరగుశ్రీవేణుగో-పాలునకునూ॥ జయ

రాగమాలిక - ఆదితాళము.

పల్లవి.

కన్నతల్లికరుణించిబ్రోవుమిక-నన్యుడనిమనసావేరెంచక.

అనుపల్లవి.

సన్నుతింతునరుణాద్రిపురివెలయు-సాంబశివునిముద్దుమోహనాంగి॥ కన్న

౧ శాంతరూపిశరదిందుకళాధరి-చండభైరవిత్రిశూలిని
సంతోషముగముద్దుగానభక్తిమొసగు-సన్నుతాంగిసాధుపోషణి
పంతముగసురరంభాదికాంతలు-పంతువరాళిపదచాళ్లని
వింతగానుకొలువుండువేళలో-వేడ్కమీరనానందభైరవి॥ కన్న

౨ కంబుకంటికలహంసగామిని-కౌమారిపరమకల్యాణి
అంబుజాక్షులెల్లవేగసురటివిసరే-టందముగనుగొని
తుంబురునారదులెల్లనీమహిమ-తోడిజామునవీణనుబిలహరిని
గంభీరముగశంకరాభరణమును-గానములనుసేయుదురనుదినము॥

౩ నగరాజకుమారినీతోడి-నాణెముగలదైవములేదనుచు
జగతిలోనజనులెల్లపొగడగను-జలజనేత్రిమధ్యమావతి
సొగసుగానుసారంగనయనలు-సొంపుమీరసారంగమిచ్చు
బాగుగానుపాడగనసావేరి-చాలవేణుగోపాలసోదరి॥ కన్న

సారంగపాణి కీర్తనలు . చతుర్థభాగము.

సర్వము సంపూర్ణము.